క్లుప్తంగా

హుండీ లెక్కింపు



బాన్సువాడ: బీర్కూర్ మండలం బైరాపూర్ రుక్మిణి విఠలేశ్వర మందిరం హుండీని గురువారం ఆలయ కమిటీ ధర్మకర్త ద్రోణవల్లి సతీష్ ఆధ్వర్యంలో లెక్కించారు. ప్రతి ఏడాది హుండీని లెక్కిస్తామని ఆయన అన్నారు. హుండీలో రూ.6.74 లక్షలు వచ్చినట్లు, ఆలయ అభివృద్ధి కోసం భక్తులు సమర్పించిన డబ్బులు ఉపయోగిస్తామని అన్నారు. సర్పంచి సాయిలు, సహకార సంఘం అధ్యక్షుడు రామకృష్ణగౌడ్, బీఆర్ఎస్ నాయకులు కాటేపల్లి సాయిలు తదితరులున్నారు.

భగత్ సింగ్ జయంతి



భిక్కనూరు: తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో గురువారం భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ గుప్తా, భగత్ సింగ్ స్ఫూర్తితో తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణ కోసం పోరాడుతామన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

షాదీఖానాకు నిధులు మంజూరు

బిచ్కుంద(జుక్కల్): మండల కేంద్రంలోని షాదీఖానాకు ప్రభుత్వం రూ.50 లక్షల నిధులు మంజూరు చేసింది. 20 ఏళ్ల క్రితం షాదీఖానా నిర్మించారు. అక్కడ నీటి, వంటశాల సౌకర్యాలు కల్పించలేదు. నాటి నుంచి నేటి వరకు వినియోగంలోకి రాలేదు. పూర్తిగా శిథిలావస్థకు చేరిపోవడంతో దానికి మరమ్మతులు చేయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని ముస్లింలు, ఎమ్మెల్యే హన్మంత్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయన వెంటనే సీఎం దృష్టికి తీసుకెళ్లి రూ.50 లక్షల నిధులు మంజూరు చేయించారు. దీంతో ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న కల నేటితో నెరవేరిందని ఎమ్మెల్యేకు ముస్లింలు కృతజ్ఞతలు తెలిజేశారు.

ఆర్థిక సాయం అందజేత



దోమకొండ: సంఘమేశ్వర్ గ్రామానికి చెందిన బట్ట మంజుల గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి షబ్బీర్‌అలీ, మృతురాలి భర్త ఎల్లయ్యకు షబ్బీర్‌అలీ ఫౌండేషన్ తరపున రూ.5 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, నాయకులు బాల్‌రాజ్, గంగయ్య పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



ఎల్లారెడ్డి: పట్టణంలోని 12 వార్డులలో గురువారం స్వచ్ఛత ర్యాలీలను నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. ప్రతి వార్డులో ప్రతి ఒక్కరు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మున్సిపల్ కౌన్సిలర్లు, కమిషనర్ జగ్జీవన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

పాలాభిషేకం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పట్టణంలోని మెప్మా కార్యాలయంలో మంత్రి కేటీఆర్ చిత్రపటానికి గురువారం మెప్మా ఆర్పీలు పాలాభిషేకం చేశారు. మంత్రి కేటీఆర్ మెప్మాల వేతనాలు రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచడాన్ని హర్షిస్తూ వారు పాలాభిషేకం చేశారు. అమృత, రేఖ, సవిత, కిరణ్ తదితరులున్నారు.

గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

నవరాత్రులు పూజలందుకున్న లంబోదరుడు గురువారం గంగమ్మ చెంతకు చేరాడు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో ఉంచి ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. బ్యాండు మేళాలు, డప్పువాయిద్యాలు, యువకుల డ్యాన్సుల మధ్య శోభాయాత్ర సాగింది. మహిళలు గణేశ్‌లకు మంగళహారతులిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. విగ్రహాల శోభాయాత్ర చూసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. గణపతి బప్పా మోరియా, బైబోలో గణేశ్ మహరాజ్‌కీ జై నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భద్రతను పర్యవేక్షించారు. – సాక్షి నెట్‌వర్క్



కామారెడ్డిలో వినాయక విగ్రహాల శోభాయాత్ర



నర్వలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు



మద్నూర్‌లో..



బంజరాతండాలో వినాయకుడి శోభాయాత్ర



తాడ్కోల్ చెరువులో క్రేన్‌తో గణపయ్య నిమజ్జనం



గణేశ్ శోభాయాత్రలో కామారెడ్డి కల్కినగర్‌వాసులు



మద్నూర్‌లో నిమజ్జనానికి సిద్ధమైన భారీ గణనాథుడు



కామారెడ్డి టేక్రియాల్ చెరువులో నిమజ్జనం



కామారెడ్డి టౌన్ నిమజ్జనానికి తరలుతూ..



కామారెడ్డిలో శోభాయాత్రలో బ్యాండ్ వాయిస్తూ..



నృత్యాలు చేస్తూ..



నిజాంసాగర్: చెరువులో నిమజ్జనం



మద్నూర్‌లో డ్యాన్సులు చేస్తున్న యువకులు



జిల్లా కేంద్రంలో డప్పు కొడుతున్న మహిళలు



లింగంపేటలో ..

దాతలకు ఘన సన్మానం

నిజాంసాగర్(జుక్కల్): తుర్కపల్లి గణేశ్ మండపం వద్ద గురువారం గణపతి విగ్రహదాత, అన్నదాతలను మండప నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. గణపతి విగ్రహానికి దాతగా నిలిచిన డీఎస్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్, అన్నదాత లింగాల శంకర్‌ను సన్మానం చేశారు. నాయకులు పుప్పాల విఠల్, కోకరాజు, సాలెల్లి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



దాతలను సన్మానిస్తున్న మండలి నిర్వాహకులు

గణేశ్ లడ్డూల వేలం పాట



దేవునిపల్లిలో లడ్డూ వేలం నిర్వహిస్తున్న నిర్వాహకులు



కామారెడ్డిలోని శివసాయి వినాయక మండపం వద్ద వేలంలో లడ్డూ దక్కించుకున్న విజయలక్ష్మి, ఉమ

కామారెడ్డి రూరల్: దేవునిపల్లి వీడీసీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుని లడ్డూ వేలాన్ని గురువారం ఉదయం మల్లన్న ఆలయం ఆవరణలో పాడారు. ఇందులో మొదటి లడ్డూను నీలం పవన్ రూ.2,700లకు దక్కించుకున్నారు. అలాగే రెండో లడ్డూను దొడ్లే సంజీవ్ కుమార్ రూ.501కి, మూడవ లడ్డునూ కోలాల మనోహర్ గౌడ్ రూ.201 దక్కించుకున్నారు. స్థానికులు మర్కంటి స్వామి, కాసర్ల రవీందర్, నవీన్, తదితరులున్నారు

తాడ్కోల్‌లో..

బాన్సువాడ రూరల్: తాడ్కోల్ గ్రామ పద్మశాలి బాల గణేష్ మండలి లడ్డూకు వేలం పాట నిర్వహించగా అదే గ్రామానికే చెందిన అందె సాయిలు రూ.60,616కు సొంతం చేసుకున్నారు. ఆపిల్‌ను వేలం వేయగా సామాల హన్మాండ్లు రూ.11 వేలకు దక్కించుకున్నారు. కలషం రూ.11,500కు గాజుల రాజు సొంతం చేసుకున్నారు. గత 34 ఏళ్లుగా నియమ నిష్ఠలతో గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు సామల రఘు, వాసు, శ్రీహరి, బాలకిషన్, లక్ష్మాగౌడ్, నాగరాజు, కృష్ణారెడ్డి, శివలు పేర్కొన్నారు.

వినాయకుడికి అంగన్‌వాడీల వినతి



నస్రుల్లాబాద్‌లో వినతి పత్రం అందిస్తున్న అంగన్‌వాడీలు



లింగంపేటలో చప్పట్లు కొడుతూ నిరసన..

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండల కేంద్రంలో గురువారం అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా వినాయక విగ్రహానికి వినతిపత్రం అందించారు. సీఎం కేసీఆర్ మనసు మార్చి మా డిమాండ్లను నెరవేర్చేలా చేయండి అని వినాయడిని వేడుకున్నారు. సర్పంచ్ అరిగె సాయిలు మద్దతు తెలిపారు. అంగన్‌వాడి టీచర్లు గంగామణి, గౌరవ్వ, జమున, రూప, స్వరూప పాల్గొన్నారు.

చప్పట్లు కొడుతూ..

లింగంపేట(ఎల్లారెడ్డి): తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడి ఉద్యోగులు గురువారం చప్పట్లు కొడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి ఉద్యోగులు మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతనం చెల్లించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండు చేశారు.

ఆస్పత్రి ఏర్పాటు చేయకుంటే ఆందోళన చేస్తాం

దోమకొండ: దోమకొండలో వంద పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని, లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, పట్టణ అధ్యక్షుడు సీతారా మధు హెచ్చరించారు. గురువారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. పదిహేనేళ్లుగా వంద పడకల ఆస్పత్రి చేయాలని కోరుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. దోమకొండలో పోరాటాలు చేస్తున్నా పట్టించుకోకుండా బిచ్కుందలో ఏర్పాటు చేశారని మండిపడ్డారు. దోమకొండలో ఆస్పత్రి ఏర్పాటు వల్ల 110 గ్రామాలకు ప్రయోజనం ఉంటుందన్నారు. గత ఎన్నికల్లో దోమకొండలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించి మోసం చేశారన్నారు. పార్టీ మండల నాయకులు నాగారపు లింగం, బందం రాజేశ్వర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

చెవిలో పువ్వులతో ఆశాల నిరసన

సాక్షి నెట్‌వర్క్ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశావర్కర్లు చేపట్టిన సమ్మె గురువారానికి నాలుగో రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా సమ్మె శిబిరాలలో ఆశాలు చెవిలో పువ్వు పెట్టుకుని నిరసనలు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు కనీస వేతనంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.





జిల్లా కేంద్రంలో చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలుపుతున్న ఆశావర్కర్లు.. నాగిరెడ్డిపేటలో..



ఎల్లారెడ్డిలో ..



తాడ్వాయిలో..



రామారెడ్డి తహసీల్ కార్యాలయం వద్ద..

బీఆర్ఎస్‌లో చేరిక



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పలు పార్టీలకు చెందిన 100 నాయకులు, కార్యకర్తలు గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దిమహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి స్వచ్ఛందంగా వచ్చి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ధర్మారెడ్డి, వైస్ఎంపీపీ నర్సింలు, ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాదున్ నబీ వేడుకలు



పిట్లం: మిలాదున్ నబీ వేడుకల్లో చిన్నారులు



ఎల్లారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలో ముస్లింలు గురువారం మిలాదున్ నబీ సందర్భంగా మహ్మద్ ప్రవక్త జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని మజీదులలో వక్తలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అటోనగర్‌లో శాబోద్దీన్ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పండగను చిన్నారులు, పెద్దలు ఆనందంగా జరుపుకున్నారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డి: మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకుని ముస్లింలు బుధవారం రాత్రి జగ్‌నేకి రాత్ నిర్వహించిన అనంతరం గురువారం ఉదయం ఎల్లారెడ్డిలోని షాబాషావాలీ దర్గా నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.

గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమి పూజ

బాన్సువాడ: పట్టణంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి గురువారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. రూ.40 లక్షలతో గ్రంథాలయ భవనం నిర్మాణం చేపడుతున్నామని, మరో రూ.25 లక్షలు గ్రంథాలయ సంస్థ నుంచి మంజురు చేసేందుకు జిల్లా గ్రంథాయల సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్ హామీ ఇచ్చారని అన్నారు. ఈ నిధులతో గ్రౌండ్ ఫ్లోర్‌లో రెండు గదులు, పుస్తకాల గదులు నిర్మాణం చేపట్టాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేస్తున్నందున గ్రంథాయలంలో అందుబాటులో ఉండే పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు. జిల్లా గ్రంథాయల సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, ఆర్డీవో భుజంగరావు, నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, ఎజాస్, పిట్ల శ్రీధర్, తదితరులున్నారు.



శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ శ్రీనివాస్ రెడ్డి

సమాచారం..

నేడు సహకార సంఘం మహాజన సభ

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మాల్తుమ్మెద సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహాజన సభ నిర్వహించనున్నట్లు చైర్మన్ నర్సింలు గురువారం తెలిపారు. మండలకేంద్రం గోపాల్‌పేటలోని రైతువేదికలో సమావేశం జరుగుతుందని, రైతులందరూ సమావేశానికి హాజరవ్వాలని ఆయన కోరారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు

కామారెడ్డి అర్బన్: దేవునిపల్లి వీర వేంకట రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో నేడు(శుక్రవారం) పున్నమి సందర్భంగా ఉదయం 9 గంటలకు సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు బి.శ్రీనివాస్‌రావు తెలిపారు. ఆసక్తిగల వారు పూజలో పాల్గొనవచ్చని , అన్నదానం కూడా ఉంటుందని చెప్పారు.

నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు

మాచారెడ్డి: చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్తల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌ను సత్కరించారు. ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.కోటి మంజూరు చేయించినందుకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్మకర్తలు సన్మానం చేశారు. నిధుల మంజూరు కోసం కృషి చేసిన ఎంపీపీ నర్సింగరావు, జెడ్పీటీసీ మినుకూరి రామ్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దేవాదాయ శాఖ డిప్యూటీ ఇంజనీర్ స్రవంతి, ఆలయాన్ని సందర్శించి ఆలయ పునర్నిర్మాణ విషయాలపై చర్చించారు.



గంప గోవర్ధన్‌ను సన్మానిస్తున్న చుక్కాపూర్ ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు

'విద్యార్థుల భవిష్యత్ కోసం కృషి చేస్తా'



మాచారెడ్డి: లచ్చాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీజీ హెచ్ఎంగా బాధ్యతలు చేపట్టిన లక్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డిని గురువారం పాఠశాల విద్యా కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. రాజన్న సిరిసిల్లా జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట ఉన్నత పాఠశాల నుంచి పదోన్నతిపై వచ్చిన రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవష్యత్తు కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎంపీటీసీ బూస శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్మన్ జయరాంశర్మ, వీడీసీ చైర్మన్ దేవేందర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

'కావాలనే తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారు'



భిక్కనూరు: దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు సిద్ధరామేశ్వరాలయంలో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అక్టోబర్ 1న శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందె మహేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన అధ్యక్షతన కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ..కొందరు కావాలని తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. ఆలయానికి చెందిన ఐదు ఎకరాల భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడామన్నారు. సమావేశంలో డైరెక్టర్లు బసవయ్య, బావు, బాలక్రిష్ణగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నీలంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.